క్లుప్తంగా

విజినిగిరిలో వైద్యశిబిరం



విద్యార్థులకు నేత్రవైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో హిందుస్థాన్ స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో బుధవారం నేత్ర, సాధారణ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఫణీంద్రరెడ్డి, ప్రణవి, ఉదయ్ తదితరులు సుమారు150 మంది విద్యార్థులు, పెద్దలకు సాధారణ వైద్యతనిఖీలతో పాటు నేత్ర పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. స్కౌట్స్, గైడ్స్ స్టేట్ చీఫ్ కమిషనర్ బి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు



కషాయాల తయారీని పరిశీలిస్తున్న ఒడిశా రైతులు

బొండపల్లి: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలా మేలని ప్రకృతి వ్యవసాయ అధికారులు అన్నారు. మండలంలోని జి.పి.అగ్రహారంలో రైతులు ప్రకృతివ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న పంటలను ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆదర్శ రైతులు బుధవారం పరిశీలించారు. ఇక్కడ పంటల సాగు విధానం, తెగుళ్ల నివారణకు వినియోగించే కషాయాలు,జీవామృతాల తయారీ విధానాన్ని, ఏటీఎం మోడల్ను వీరికి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారులు వివరించారు. ఒడిశా రైతులు మాట్లాడుతూ తాము కూడా ఇదే తరహాలో ప్రకృతి వ్యవసాయం చేయాలను కుంటున్నామని, అందుకు తగిన సూచనలు, సలహాలను రైతుల నుంచి తీసుకునేందుకే ఇక్కడికి వచ్చామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ అధికారులు సులోచన, నీలిమ, రమేష్,సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి

చీపురుపల్లిరూరల్(గరివిడి): అగ్ని ప్రమాదాల నివారణపై గరివిడి మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అగ్నిమాపక శాఖ అధికారి హేమసుందర్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రమత్తంగా ఉంటే చాలా ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నివారించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇన్చార్జ్ హెచ్ఎం ఏ.సత్యశ్రీనివాస్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రిఫరీలుగా ఎంపిక



ఎల్.జి.ఎన్. కుమార్



పి.శ్రీనివాస రావు



వి.జగదీష్

కొత్తవలస: విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ మైదానంలో ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న ఎస్బీఐ ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్న మెంట్కు కొత్తవలసకు చెందిన ముగ్గురు రిఫరీలుగా ఎంపికయ్యారని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.సూరిబాబు బుధవారం తెలిపారు. ఎల్.జి.ఎన్.కుమార్(నేషనల్ రిఫరీ), పి.శ్రీనివాసరావు (స్టేట్), వి.జగదీష్ స్టేట్ రిఫరీగా వ్యవహరించనున్నారు. వీరిని పీడీ కె.కృష్ణంరాజు,సీనియర్ క్రీడాకారులు గొరపల్లి శివ, మహేంద్ర,బాలరాజు తదితరులు అభినందించారు.

హమాలీ చార్జీల చెల్లింపు



రైతులకు చెక్కులు అందజేస్తున్న పీఏసీఎస్ కార్యదర్శి రామకృష్ణ

గంట్యాడ: ఖరీఫ్ సీజన్ 2021–22లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి హమాలీ చార్జీల చెల్లింపు పక్రియ బుధవారం ప్రారంభమైంది. రైతులకు హమాలీ చార్జీలు చెల్లించాలని మండలానికి చెందిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు చలుమూరి వాసుదేవరావు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో లక్కిడాం పీఏసీఎస్ పరిధిలో రైతులకు హమాలీ చార్జీలు చెల్లించాలని సొసైటీ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. లక్కిడాం పీఏసీఎస్ పరిధిలో హమాలీ చార్జీల నిమిత్తం రైతులకు రూ.16 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు బుడతానపల్లి గ్రామంలో రైతులకు లక్కిడాం పీఏసీఎస్ కార్యదర్శి రామకృష్ణ చెక్కులు అందజేశారు.

పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యం

- 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి'లో ఎమ్మెల్యే కడుబండి, ప్రజాప్రతినిధులు

వేపాడ: 'పేద,బడుగు బలహీన వర్గాల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పని చేస్తున్నారని, రానున్న ఎన్నిక ల్లోనూ ప్రజలంతా ఆయన్ని ఆశీర్వదించా లని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. బుధవారం సాయంత్రం రామస్వామి పేట గ్రామంలో నిర్వహించిన 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో అందించిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. అంతకుముందు నోడల్ అధికారి ఉమ ఆధ్వర్యంలో సచివాల యం వద్ద సంక్షేమపథకాల బోర్డును ఎంపీపీ దొగ్గసత్యవంతుడు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, సర్పంచ్ వడ్లమాని శర్మ పాల్గొన్నారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని సచివాలయం–4 పరిధిలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం పల్లె నిద్ర చేశారు. బుధవారం ఉదయం వీరితో కలిసి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అల్పాహారం చేశా రు. అనంతరం ఇంటింట ప్రచారం చేశారు.



శృంగవరపుకోట: ఎస్.కోటలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

గుర్ల: సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్మోహన్రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని, ఆయన అమలు చేస్తున్న పథకాలతో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు అన్నారు. నడుపూరు గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, సర్పంచ్ తాతమ్మ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి...

బొండపల్లి: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, ఈ ప్రగతి కొనసాగాలంటే వై.ఎస్.జగన్మోహన్రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. దేవుపల్లి గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, ఎంపీటీసీ రాపాక వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కొత్తవలస: కొత్తవలసలో ఇంటింట ప్రచారం చేస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు తదితరులు

అర్హతే ప్రామాణికం

దత్తిరాజేరు: పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న సీఎం జగన్మోహన్రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి కోరారు. 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా గడసాం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ నేతేటి దీపికతో కలిసి బుధవారం వారు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు.

జగనే మళ్లీ రావాలి

జామి: సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు అన్నారు. భీమసింగి గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాల యం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ వద్ద పార్టీ జెండా ఎగురవేసి, గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, జేసీఎస్ కన్వీనర్ గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..

చీపురుపల్లిరూరల్(గరివిడి): అన్ని వర్గా ప్రజల కోసం ఆలోచిస్తున్న సీఎం జగన్మోహన్రెడ్డిని ప్రజలంతా దీవించాలని గరివిడి మండల వైఎస్సార్సీపీ నాయకులు కోరారు. గరివిడి మండలంలోని దువ్వాం సచివాలయం వద్ద 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, జేసీఎస్ ఇన్చార్జి పొన్నాడ కుమార్, స్థానిక సర్పంచ్ తోట స్వాతి, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



గుర్ల: నడుపూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, నాయకుడు సన్యాసినాయుడు



దత్తిరాజేరు: గడసాం సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



బొండపల్లి: దేవుపల్లిలో వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



జామి: భీమసింగిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ సరయు, రవికుమార్

జగన్తోనే సమగ్రాభివృద్ధి

మెంటాడ(గజపతినగరం రూరల్): సీఎం జగన్తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని పురిటిపెంట మాజీసర్పంచ్ మండల సురేష్ అన్నారు. పురిటిపెంటలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వమూ చేయని విధంగా జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జరుగుతోందన్నారు. మండల వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

లక్కవరపుకోట/కొత్తవలస: ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎల్.కోట మండలంలోని కొట్యాడలో, కొత్తవలస సచివాలయం –4లో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తవలసలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబుతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు.



వేపాడ: రామస్వామిపేటలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు.తదితరులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): దువ్వాంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు



మెంటాడ(గజపతినగరం రూరల్): పురిటిపెంట సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు



వేపాడ: రామస్వామిపేటలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

మంత్రి బొత్స ఆరోగ్యం కోసం పూజలు

చీపురుపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హృద్రోగ సమస్య కారణంగా హైదరాబాద్లో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ గుర్ల మండలంలోని పకీరుకిట్లాలి ఎంపీటీసీ బూర్లె జోగినాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బుధవారం పూజలు చేశారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టారు.

గొట్లాంలో...

బొండపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ గొట్లాంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్సీపీ నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి అభిషేకాలు చేశారు. వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ మహంతి రమణ,నాయకులు మీసాల తులసీరాం, మాజీ ఎంపీటీసీ మండల రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లి: గొట్లాం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైస్ ఎంపీపీ సరోజిని, తదితరులు



చీపురుపల్లి: కనకమహాలక్ష్మి ఆలయంలో కొబ్బరికాయలు కొడుతున్న ఎంపీటీసీ జోగినాయుడు తదితరులు

'ఆడుదాం ఆంధ్రా'కు సిద్ధం కండి

శృంగవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు క్రీడాకారులను సిద్ధం చేయాలని జిల్లా సెట్విజ్ సీఈఓ బి.రామ్గోపాల్ సచివాలయ ఉద్యోగులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల నిర్వహణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రామ్గోపాల్ మాట్లాడుతూ వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ క్రీడల పోటీలు మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన యువ తీ, యువకులకు వేర్వేరు గా క్రీడలు నిర్వహించాలని, ఒక్కో క్రీడాకారుడు రెండు క్రీడల్లో మాత్రమే పాల్గొనే అవకాశం ఉంద న్నారు. సచివాలయ స్థాయిలో క్రీడలు నిర్వహించి, అక్కడ గెలుపొందిన వారు మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పాల్గొంటారన్నారు. సచివాలయ, మండల స్థాయిలో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి పారితోషికాలు ఇవ్వరని, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పాల్గొనే క్రీడాకారులకు నగదు పారితోషికం ఇస్తారని చెప్పారు. క్రీడాకారులు తమ సచివాలయాల్లో ముందుగా వారి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.



సచివాలయ ఉద్యోగులతో సమావేశానికి హాజరైన సెట్విజ్ సీఈఓ రామ్గోపాల్, తదితరులు

సక్రమంగా విధులు నిర్వర్తించకుంటే చర్యలు



వైద్య సిబ్బందితో సమావేశమైన డీఎంహెచ్ఓ భాస్కరరావు

మెంటాడ(గజపతినగరం రూరల్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సక్రమంగా విధులు నిర్వర్తించని వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి(డీఎంహెచ్ఓ) భాస్కరరావు అన్నారు. మండలంలోని మరుపల్లి పీహెచ్సీలో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు.ఆస్పత్రిలో రికార్డులు, మందుల నిల్వల ను పరిశీలించారు. అనంతరం ఆయన ఆస్పత్రి వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, మరో మారు ఇలా జరిగితే నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం ఆస్పత్రిలో అందుబాటులో ఉంటూ రోగులకు పూర్తి స్థాయిలో వైద్యసేవలందించాలని సూచించారు. ఆయన వెంట వైద్యుడు సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: స్థానిక మేజర్ పంచాయతీ శివారు సీతంపేట గ్రామంలో డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం భూమిపూజ చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని స్థానిక అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులను ఎమ్మెల్యే సూచించారు.

గ్రామస్వరాజ్యం సాకారం



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: మహాత్మా గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగన్మోహన్రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో సాకారం చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొట్యాడ గ్రామంలో సుమారు రూ.64 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాల భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయని, గతంలో మాదిరిగా మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేదన్నారు. ఎంతో మంది పాలకులు మారినా గ్రామాల రూపు రేఖలు ఏమాత్రం మారలేదని, జగన్మోహన్రెడ్డి సీఎం అయిన తర్వాత సమూల మార్పులు జరిగాయన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు వెలశాయని చెప్పారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, రైతు భరోసా కేంద్రాల ద్వా రా విత్తనాలు,ఎరువులు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ల ద్వారా వైద్యసేవలు ప్రజలకు ఉన్న ఊరిలోనే అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, సర్పంచ్ కొట్యాడ దేవి, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ మెంబర్ కొట్యాడ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొట్యాడ జగన్, వైఎస్సార్సీపీ నాయకులు కొట్యాడ మహేష్, పినిశెట్టి కిష్టప్పదొర పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



గుర్ల: పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరిస్తున్న లైబ్రేరియన్ రామారావు

పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, జ్ఞాన సముపార్జనకు విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాల అధికారులు, ఉపాధ్యాయులు అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా గుర్ల, గజపతినగరం, శృంగవరపుకోట, చీపురుపల్లి, గంట్యాడ శాఖా గ్రంథాలయాలతో పాటు బొండపల్లి మండలం లోని దేవుపల్లి గ్రంథాలయం, చీపురుపల్లిలోని ఆశయ రూరల్ లైబ్రరీలో బుధవారం పుస్తకప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించడంతో పాటు పఠనం చేశారు. లైబ్రేరియన్లు రామారావు, కె.సూర్యనారాయణ, వై.స్వప్న, ఏ.బుచ్చింనాయుడు, రామభద్రరాజుఆశయ రూరల్ లైబ్రరీ వ్యవస్థాపకుడు రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

– గుర్ల/బొండపల్లి/గజపతినగరం/చీపురుపల్లి /శృంగవరపుకోట /గంట్యాడ



బొండపల్లి: దేవుపల్లిలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



చీపురుపల్లి: శాఖా గ్రంథాలయం పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



గజపతినగరం: పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



శృంగవరపుకోట: పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



గంట్యాడ: విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్న లైబ్రేరియన్ రామభద్రరాజు



చీపురుపల్లి: జి.అగ్రహారం రూరల్ లైబ్రరీలో పుస్తక ప్రదర్శన

నుజ్జునుజ్జయిన లారీ



ప్రమాదంలో నుజ్జయిన లారీ

లక్కవరపుకోట: మండలంలోని అరకు–విశాఖ రోడ్డులోని లక్కవరపుకోట జంక్షన్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున రెండు లారీలు ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం ..ఎస్.కోట మండ లం బొడ్డవర సమీపంలో చేపడుతున్న హైవే రోడ్డు పనులకు విశాఖపట్నం నుంచి లారీలతో ఫ్లైయాష్ తరలిస్తున్నారు. లక్కవరపుకోట జంక్షన్ సమీపంలో ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి మరో లారీ బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన లారీ ముందు బాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదం తెలుసుకున్న ఎస్ఐ ముకుందరావు ఘటనా స్థలానికి చేరుకొని నుజ్జునుజ్జయిన లారీని పక్కకు నెట్టించి ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.